

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 13, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


## నేడే కుక్కల దత్తత కార్యక్రమం

### కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*



కుక్కల దత్తతతో పాటు, వ్యాక్సినేషన్ చేసేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున చేపట్టనున్న కుక్కల దత్తత, వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్నారాయణ్ అమిత్, పశుసంవర్ధక, మున్సిపల్, అధికారులతో కలిసి కుక్కల వ్యాక్సినేషన్, దత్తతకై ఏర్పాటు చేస్తున్న రాంనగర్ పార్కులో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుక్కల దత్తత కార్యక్రమంలో భాగంగా 13న ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథులకు పోలీస్ డాగ్స్ ద్వారానే సెల్యూట్‌తో పాటు, బొకేల అందజేత ఉంటుందని, అనంతరం కుక్కలకు ఇచ్చే వ్యాక్సినేషన్‌ని ముఖ్య అతిథి పరిశీలిస్తారని, దత్తత ఇచ్చే కుక్కల పరిశీలన, బెలూన్లు ఎగరవేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, ఈ సందర్భంగా నిర్వహించే పోలీస్ డాగ్ విన్యాసాలను తిలకిస్తారని తెలిపారు. కుక్కల దత్తత అనంతరం ముఖ్య అతిథుల ప్రసంగం ఆ తర్వాత కార్యక్రమ ముగింపు ఉంటాయని, నల్గొండ జిల్లాలోని జంతుప్రేమికులు ప్రత్యేకించి కుక్కలు దత్తత తీసుకోదల్చుకున్నవారు రాంనగర్ పార్క్‌లో ఉదయం 7:30 గంటలకు హాజరుకావాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిడాక్టర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు ఉన్నారు.

## సభలను, చట్టాలను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





*నల్గొండ జిల్లా బ్యూరో*

బెంగళూరులో పట్టణంలో 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్, ఇండియా రీజియన్ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి.నరసింహా చార్యులు, చైర్మన్ ఓయస్ డి.గోవర్ధన్ రెడ్డి, అధికారులు. తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభలు నిజమైన చర్చా దేవాలయాలుగా మారినప్పుడు ప్రజాస్వామ్యం వృద్ధి చెందుతుందని, శాసనసభ్యులుగా మనం ఒకరినొకరని గౌరవిస్తూ శ్రద్ధగా వినినట్లయితే, విభిన్న అభిప్రాయాలను గౌరవిస్తే, ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తే, ప్రజల విశ్వాసాన్ని పెంచుకోవడమే కాకుండా వారి ఆకాంక్షలను కూడా నెరవేర్చగలమని ఆయన తెలిపారు. ప్రజా స్వామ్యానికి కేంద్రబిందువు శాసన సభ, శాసన మండలి సభలని ఆయన అన్నారు. ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు తమ కోసం మాట్లాడతారని, వారి ప్రయోజనాలను కాపాడుతారని, రాజ్యాంగ విలువలను నిలబెడుతారని నమ్ముతారు. అయితే, ఇటీవలి కాలంలో, అంతరాయాలు, అర్థవంతమైన చర్చ లేకపోవడం, శాసనసభ కార్యకలాపాలలో గౌరవం లేకపోవడం గురించి పౌరులలో కాస్త ఆందోళన పెరుగుతోందన్నారు. సభలో చర్చలు ఉత్సాహంగా ఉండాలి, కానీ ఎప్పుడూ అగౌరవంగా ఉండకూడదని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రెండు శాసన సభలు ప్రజల అభ్యున్నతి కోసం, మిగతా 3లో

## ప్రజావాణి కార్యక్రమం రద్దు



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్లో జిల్లా అధికారులతో నిర్వహిస్తున్న సమీక్ష సందర్భంగా ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు సమర్పించేందుకు ఎవరు జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

## మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండ సురేఖ నిలితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బిర్లఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల పోస్టర్ రిలీజ్ చేశారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆలేరు నియోజకవర్గానికి ఎక్కువ శాతం యూరియా ను పంపిణీ చేయాలని కోరారు. దీంతో మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి ఎక్కువ శాతం యూరియాను ఆలేరు రైతుల సౌకర్యార్థం పంపిణీ చేస్తానని హామీ ఇవ్వటం జరిగిందన్నారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊంజల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఉంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. వివిధ రకాల పూలతో, తులసి దళాలతో, పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు, అర్చక స్వాములు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళంనడుమ అమ్మవారికి ఉంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనిపు చేయించారు. వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియా డుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తు, శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

# నేడు లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



మునగాల, మేజర్‌న్యూస్ : రాజీమార్గం రాజమార్గమని,కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చు అని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడారు. నేడు జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు.రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని నువ్వెంత నీ బతుకేంత అనే ముందు కెసిఆర్, టిఆర్ఎస్ పార్టీ లేకపోతె ఎమ్మెల్యే సామేల్ బతుకేమిటో, నువ్వేమిటో తెలుసుకొని ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం యాకూబ్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సామేల్ అరడుగుల అందగాడు అయినట్లు జగదేశ్వర్ రెడ్డిని లిల్లీపాప్ పొట్టోడు అనడం ఆయన అహంకార మాటలకు నిదర్శనం అన్నారు. సామేల్ ఎమ్మెల్యే కాకముందు ఆస్తులెన్ని, రెండేళ్ల కాలంలో అక్రమంగా కూడబెట్టుకున్న ఆస్తులెన్నో ప్రజలకు తెలుసన్నారు. తుంగతుర్తి దాదాలా వైన్స్ షాపుల కాడ వసూళ్లు చేసింది తెలుసన్నారు. సొంత పార్టి నాయకులే ఛీ ఛీ అంటుంటే సత్యహరిచంద్రుడి లా జగదేశ్వర్ రెడ్డి పై విమర్శ చేయడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే నిరూపణ చేయాలని, లేదంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# యూరియా కొరతపై అఖిలపక్ష నాయకులతో వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వరి పంట పండిస్తున్నందున యూరియా ఎక్కువగా సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అఖిలపక్ష నాయకులు వ్యవసాయ అధికారులును కోరారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లుతో సమావేశమై యూరియా కొరత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సమావేశమై చర్చించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంత మంది నాయకులు యూరియాను డైవర్ట్ చేసి అక్రమ పద్ధతిలో తరలించుకుపోతున్నారని సూర్యాపేట జిల్లాకు తక్కువగా యూరియా సరఫరా అవుతున్నదని జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని అందరికీ సమానంగా పంపిణీ అయ్యే విధంగా చూడాలని కోరారు. డీలర్లు కూడా లాభా పేక్ష లేకుండా ప్రస్తుత తరుణంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి, ఏవో రజని, అఖిలపక్ష నాయకులు వరప్రసాద్ రెడ్డి, కనగాల నారాయణ, ప్రభాకర్, వెల్లువోలు చిట్టిబాబు, రాధాకృష్ణ డీలర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాల పై నిరంతరం నిఘా

## కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ సబ్ డివిజన్ పరిధిలోని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అక్రమ వ్యాపా రాలు చేసిన కఠిన చర్యలు తప్పవని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల నుండి అక్రమంగా ఇసుక లారీలో కానీ ట్రాక్టర్లలో గాని తరలిస్తే వాహనాలను సీజ్ చేసి నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కింద కేసులు నమోదు చేస్తామన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన, పేకాట ఆడిన, పశువుల అక్రమ రవాణా ఒంటి వాటిపై ఉక్కు పాదం మోపుతమన్నారు. అక్రమ వ్యాపారాలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, ఇ విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి, పేకాట, పశువులు, ఇసుక అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడే వారి వివరాలు ఎవరికైనా తెలిస్తే డి.ఎస్.పి కార్యాలయం నెంబర్ 8790207855కు గాని, పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 86057 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## సాదాబైనామా క్రమబద్ధీకరణ రైతులపట్ల రేవంత్ రెడ్డి సారధ్యంలోని

# కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం

## - కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్



హాలియా, మేజర్‌న్యూస్ : రైతంటే శ్రమ, రైతంటే శ్రామిక శక్తి, రైతంటే కష్టాలకి వెనుదిరగని ధైర్యం, రైతంటే ప్రపంచానికి అన్నం పెట్టె అన్నదాత అలాంటి రైతన్నకి ప్రభుత్వాలు ఎంత చేసిన ఏమి చేసిన తక్కువే. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమబద్ధికరణకి తీసుకోచ్చిన ఆర్‌వో ఆర్ చట్టం-2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే అటకకెక్కింది. ఇటీవల సాదా బైనామా క్రమబద్ధికరణకై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ హాలియా పట్టణంలోని తన నివాసంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నిండా రెండు ఏండ్లు గడవకముందే 2023 అసెంబ్లీ ఎన్నికలకి ముందు ఇచ్చిన హామీలని ఒకటోకటిగా నెరవేర్చుతూ ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధిని నిలబెట్టుకొంది అని సాదా బైనామా క్రమబద్ధికరణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోర్ -2025 భూభారతి చట్టాన్ని తీసుకోచ్చి సెక్షన్ -6, సబ్ సెక్షన్ -1 ద్వారా దరఖాస్తులు క్రమబద్దీకరణ అవకాశం కల్పించింది అని అన్నారు. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్ధికరణకి తీసుకోచ్చిన ఆర్‌వో ఆర్ చట్టం - 2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే నిలిచిపోయింది అని తెలిపారు. ఈ సాదా బైనామా క్రమబద్ధికరణ కార్యక్రమం ద్వారా రాష్టం లోని దాదాపు 9 లక్షల 80 వేయిల మంది చిన్న సన్నకారు రైతులకి లబ్ది చేకూర్చుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి బృహతకర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొన్ని లక్షల మంది కళ్ళల్లో ఆనందానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చిన్న సన్నకారు రైతుల తరుపున ధన్యవాదములు తెలియజేశారు.

# తిరుమలగిరి చౌరస్తాలో ఘోర రోడ్డు ప్రమాదం

## లారీ డ్రైవర్‌కు ఫిట్స్... తప్పిన పెను ప్రమాదం

తిరుమలగిరి మేజర్ న్యూస్ : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో శుక్రవారం జనగాం-సూర్యాపేట జాతీయ రహదారిపై బొగ్గు లోడ్స్‌తో వెళ్తున్న లారీ డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో ప్రమాదం తృటిలో తప్పింది. జనగాం వైపు నుండి బొగ్గు లోడుతో వస్తున్న లారీ మోత్కూర్ రోడ్ నుంచి వస్తున్న ట్రాక్టర్ డోజర్‌ను ఢీకొనడంతో భారీ ప్రమాదం సంభవించింది. అదృష్టవశాత్తు ఏలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే ప్రమాదం తీవ్రతతో చౌరస్తా పరిసరాలు ధ్వంసమైపోయాయి. సెంటర్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం, తెలంగాణ తల్లి విగ్రహం పూర్తిగా ధ్వంసమయ్యాయి. సెంటర్‌లో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు విగిరి చెల్లాచెదురుగా పడ్డాయి. ప్రమాదంతో రోడ్డుపై కొంతసేపు భయాందోళన వాతావరణం నెలకొంది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. లారీ, ట్రాక్టర్ డ్రైవర్లు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. ఫిట్స్ వచ్చిన డ్రైవర్‌ను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకోని ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

# గ్రూప్ -1 పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి

హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ ః హైకోర్టు తీర్పు మేరకు గ్రూప్ -1 పరీక్షను రద్దు చేసి తిరిగి మళ్లీ నిర్వహించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గ్రంథాలయం నందు నిరుద్యోగ యువతతో కలిసి ఆయన మాట్లాడారు. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. టిజిపీఎస్సీ వైఫల్యం వలన గ్రూప్1 అభ్యర్థులు తీవ్ర అన్యాయానికి గురుయ్యారని, పరీక్షల నిర్వహణలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నందున హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరపాలన్నారు. తెలుగు మీడియం అభ్యర్థులకు పేపర్ వాల్యూయేషన్‌లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తప్పు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, బిఆర్ఎస్ యూత్ నాయకులు పెరుమాళ్ల సతీష్‌కుమార్, యూత్ నాయకులు నగేష్‌రాథోడ్, షేక్ ఇంతియాజ్, రాము పాల్గొన్నారు.

# నాడు పచ్చని పండుగ నేడు పర్యవేక్షణ లేక నిర్వీర్యం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః ఒకప్పుడు పచ్చదనంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి పల్లెల్లోను ఆహ్లాదకర వాతావరణాన్ని చూడాలన్న గత ప్రభుత్వ కల నేడు వాటి పర్యవేక్షణ లేక నిర్వీర్యమైపోతున్నాయి. మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో గత ప్రభుత్వ ఆదేశాలతో జాతీయ ఉపాధిహామీ,రాష్ట్ర ప్రభుత్వ నిధులచే ప్రతి పల్లెల్లో ఏర్పాటు చేసినట్లుగానే పెంచికల్‌దిన్నె గ్రామంలో కూడా స్వతహాగా వన ప్రేమికుడైన సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి జిల్లాలోనే ఉత్తమ పల్లె ప్రకృతివనాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ అవార్డు అందుకున్న పరిస్థితి. పల్లె ప్రకృతి వనానికి అనుకుని ఉన్న గ్రామ ఊరచెరువు కట్ట సైతం దాతల సహకారంతో ఫెన్సింగ్ వేయించి రోడువైపు ఉన్న కట్ట చుట్టూ చెట్లను అందంగా నాటించి సంరక్షిస్తే మంచి పచ్చని వాతావరణం కనపడిన పరిస్థితి.నేడు ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లోపం, గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం, ఈ ప్రభుత్వంలో పల్లె ప్రకృతివనాలు,వనసంరక్షణకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో దాతల సహకారంతో వేయించిన ఫిన్సింగ్ వైరును దొంగలు ఎత్తుకపోగా జులాయిలు, ఆకుతాయిలు ఫెన్సింగ్ స్తంభాలను పగలకొట్టి వారి వికృత చేష్టలతో రాక్షస ఆనందం పొందుతున్న వారిని పట్టించుకునే వారే కరువయ్యారు. పల్లెల్లోను ప్రకృతివనాలు పచ్చదనం కరువైతున్న ఈరోజుల్లో మంచి వాతావరణానికి సహకారం అందించి ఇలాంటి వాటిని పునరుద్ధరించి సంరక్షించాలని, పర్యవేక్షకులను ఏర్పాటు చేసి సంరక్షణ చేయిస్తే దొంగలు,ఆకుతాయిల భారిన పడకుండా అందరికి ఉపయోగపడే ఇలాంటి పచ్చదనం పల్లెల్లో వికసిస్తుందని వృక్ష , పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతి

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సూచనలతో అర్హులైన ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చటానికి నార్కెట్‌పల్లి మండలంలోని 29 గ్రామాలకు 551 పేద కుటుంబాలను సిఫార్సు చేయడం జరిగింది. పై కుటుంబాలలో ఇప్పటి వరకు 532 ఇండ్లు మంజూరి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 439 ఇండ్లు మార్కింగ్ చేయడం జరిగింది. 127 ఇండ్ల నిర్మాణము వేగవంతంగా బెస్మెంట్ లెవల్‌లోకి వచ్చాయి. ఎంపిడిఓ ఉమేష్‌చారి రూఫ్ లెవల్‌లో ఇంటి నిర్మాణాన్ని ముగ్గురు లబ్ధిదారులు తీసుకురావడం జరిగింది. 73 మంది బెస్‌మెంట్ లెవల్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం 73 లబ్ధిదారులకు ఒక లక్ష రూపాయల చొప్పున 73 లక్షలను లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగవంతానికి ప్రభుత్వం అందించే ఉచిత ఇసుకను ఇంటి నిర్మాణ సామాగ్రిని అందుబాటు ధరల్లో ఉంచారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నచో మండల హౌసింగ్ ఏఈ డి ఇందు, మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలి.

# బైక్ మెకానిక్ షాప్ ప్రారంభించిన చక్రి నాయక్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డు లారీ అసోసియేషన్ ఆఫ్ పక్కన ప్రకాష్‌నగర్ నివాసి బాను మెకానికల్ వర్క్ షాప్ ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రకాష్‌నగర్ 8వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ ఆంగోతు చక్రీనాయక్ రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాప్ యాజమాన్యం ప్రకాష్ నగర్, గణేష్ నగర్ స్థానికులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లేశ్వరమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్ తల్లి అయిన తిరునగరు మల్లేశ్వరమ్మ రెండు రోజుల క్రితం స్వర్గస్తులైనారు. వారి కుటుంబ సభ్యులు అమెరికా దేశంలో ఉండటం మూలాన వారి పార్థివ దేహం నార్కట్‌పల్లిలో భద్రపరిచి ఈరోజు వారి అంత్యక్రియలు షాబునగర్ లో వారి స్వగృహం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు షాబునగర్లోని వారి స్వగృహమునకు చేరుకొని వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లేశ్వరమ్మ మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, ఎం.డి మాగ్దూం పాష, తిరందాస్ విష్ణు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మల్లేశ్వరమ్మ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సభలను, చట్టాలను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది

*(మొదటిపేజీ తరువాయి)*

సరియైన చట్టాలను రూపొందించడం కోసం పని చేస్తున్నాయని, శాసన మండలి చైర్మన్‌గా సభలో  సభ్యులందరి హక్కులను కాపాడుతున్నానని గౌరవంగా తెలుపుతున్నానని ఆయన తెలిపారు. ఇటీవల సంక్షేమ పథకాలు, నీటిపారుదల ప్రాజెక్టులు మరియు విద్యా సంస్కరణల పై, బిసి వర్గాల రిజర్వేషన్లు పై అర్థవంతమైన చర్చలు తెలంగాణ రాష్ట్ర శాసన సభలలో జరిగాయని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే ప్రవేశపెట్టబడిన కృత్రిమ మేధస్సు, పరిశోధన, రికార్డుల నిర్వహణ సమాచారంతో కూడిన చర్చల కోసం సభ్యులకు నిజ-సమయ సమాచారాన్ని అందించడంలో సహాయపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఆయ పథకాలపై చట్ట సభల్లో సరియైన చర్చలు జరుపుతున్నామని, ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర శాసన సభలలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు.

# కామ్రేడ్ లక్ష్మమ్మకు నివాళు లర్పించిన బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో కీర్తిశేషులు కామ్రేడ్ గడ్డం సత్యనారాయణ సతీమణి కామ్రేడ్ గడ్డం లక్ష్మమ్మ మృతి చెందినది ఆమె పార్థివ దేహానికి సిపిఐ పార్టీ  జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు జోహార్ అర్పించి ఆమెకు సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసినారు.

### కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ ఆధ్వర్యంలో రసం పీల్చు పురుగులు ఎర్రనల్లి ఉధృతి పై

# రైతులకు అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పులిపలుపుల క్లస్టర్ పరిధి గంగోరిగూడెం గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం కంప సాగర్ ఎంటమాలజీ శాస్త్రవేత్త డాక్టర్ రాములమ్మ, కంప సాగర్ పరిశోధన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ లింగయ్య, శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్‌లు పత్తి పంట పొలాలను సందర్శించి రసం పీల్చు పురుగుల, ఎర్రనల్లి ఉధృతిని గమనించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చి రైతులకు అవగాహన కల్పించారు. నివారణ చర్యలను వివరించి అధిక దిగుబడులు సాధించాలనీ కోరారు. వారి మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.నరసింహ, మౌనిక రైతులు పానుగంటి నరసింహ, వీరమల్ల ఈశ్వరయ్య, గోపగోని స్వామి, సురేందర్ రెడ్డి, గోపగోని మమత, యాదమ్మ అంజమ్మ, ఇళ్ళ కిరణ్ కుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలు ఉన్నారు.

# గ్రామ పాలన అధికారులతో భూ సమస్యలకు పరిష్కారం

### - రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్
### - నూతన జిపిఓ సాగర్ల లింగయ్యకు ఘన సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామ పాలన అధికారులతో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రత్తిపల్లి, సింగారం, ఊకోండి గ్రామాలకు నూతనంగా నియమితులైన సాగర్ల లింగయ్య పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి భూభారతి కార్యక్రమంలో భాగంగా నూతనంగా జిపిఓలను నియమించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రైతుల రెవిన్యూ పరమైన అవసరాల కొరకు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రజలకు ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ రెవెన్యూ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# పిఆర్టియుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుంకరి బిక్షం గౌడ్

### - హర్షం వ్యక్తం చేసి అభినందలు తెలిపిన ఉపాధ్యాయులు




మునుగోడు, మేజర్‌న్యూస్ : పిఆర్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రాధానోపాధ్యాయులుగా పని చేస్తున్న సుంకరి భిక్షం గౌడ్ శుక్రవారం నియమితు లయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంక్షే మం, విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్ని శలు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పిఆర్టి యుటిఎస్ ద్వారా ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా చర్యలు చేపడతానని వెల్లడించారు. ఉపాధ్యా య సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, విద్యా రంగంలో ఉన్న లోటుపాట్లను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలి పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, ఉపాధ్యాయుల హక్కులు, సౌకర్యాల కోసం పోరాటం కొనసాగిస్తానని అన్నారు. పిఆర్టియుటిఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సుంకరి బిక్షం గౌడ్‌కు సంఘ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్నీ కలిగిస్తాయి

### – మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్నీ కలిగిస్తాయనీ మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్యకరమైన పోటీ భావన పెంపొందించడానికి ఈ పోటీలను నిర్వహించడం నిర్వాహకులను కొనియాడారు.పాఠశాల స్థాయిలో అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, క్రికెట్ సహా అనేక క్రీడా విభాగాల్లో విద్యార్థులను ప్రోత్సహించడానికి కొంపెల్లి గ్రామానికి చెందిన వెదిరే ఫౌండేషన్ సభ్యులు గత రెండు సంవత్సరాలుగా ఉచిత రవాణా సౌకర్యం, క్రీడా సామాగ్రిని అందజేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు. అనంతరం మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం మాట్లాడుతూ స్కూల్ స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ క్రీడలలో కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ జూనియర్ బాయ్స్ మొదటి స్థానం,వాలీబాల్ జూనియర్ బాయ్స్ మొదటి స్థానం, అండర్ 14 బాయ్స్ మొదటి స్థానం,వాలీబాల్ గర్ల్స్ ద్వితీయ స్థానం, అండర్ 14 ద్వితీయ స్థానంలో రాణించారు.విజేతలైన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించి ప్రోత్సహించారు. ఈ పోటీలను వీక్షించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యాసాగర్, సుధాకర్ రెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
13-09-2025 శనివారం

# ఏచూరి ఆశయాలను సాధిద్దాం

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహించిన ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విపరీతంగా పెరిగిపోతున్న కుల,మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, షేక్ ఖాసీం, షేక్ సైదా, వ్యకాస మండల అధ్యక్షుడు తంగెళ్ల గోపరాజు, వీరస్వామి, శ్రీను,వీరబాబు,నూకల అంజయ్య, భూక్యా సైదమ్మ,నంద,సాధినేని అన్నపూర్ణ, ఉదయగిరి వీరయ్య, శైలజ,వెంకటమ్మ, పుష్ప, భాగ్యలక్ష్మి, నాగరాజు, సంజయ్,అంజయ్య పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం ప్రథమ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ ఏచూరి విద్యార్థి దశ నుండే ఉద్యమాలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు.ఢిల్లీ జేఎన్‌యూలో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి, నిరసనలు చేపట్టారని తెలిపారు. ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు క్షీణించిన భారతదేశంలో సిపిఎం బలంగా నిలబడగలిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అన్ని పార్టీలు సోషలిజం గురించి మాట్లాడుతున్నాయని, కమ్యూనిస్టులు మాత్రమే శాస్త్రీయ సోషలిజం కావాలని కోరుతున్నాయని అన్నారు. సీతారాం ఏచూరి కృషి వలన దేశంలో 28 పార్టీలు ఒకే వేదికపై వచ్చాయని తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, మాలోతు బాలునాయక్, శీలం శ్రీను, చిన్నం వీరమల్లు, యలక సోమయ్య, పాశం వెంకటనారాయణ, రేపాకుల వెంకన్న, వీరస్వామి,పాశం వీరబాబు, మీసాల వీరబాబు, బానోతు వెంకటేశ్వర్‌నాయక్, వెంకటరెడ్డి, దుగ్గి వేణు,శీలం సావిత్రి పాల్గొన్నారు.



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతా రాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ పిలుపునిచ్చారు. ఏచూరి వర్ధంతి సందర్భంగా పెన్‌పహాడ్ మండలంలోని లింగాల గ్రామంలో సిఐటియు సిపిఎం పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రణపంగ కృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుం దని భవిష్యత్ మొత్తం మనదేనని పేర్కొన్నారు. దేశంలో విపరీతంగా పెరిగి పోతున్న కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రణపంగ బుచ్చి రాములు, సీనియర్ నాయకులు ఎస్.కె.అబ్రు, మధు సుజాత, అనిలు, ప్రేమ, శీను పాల్గొన్నారు.



నిడమనూరు, మేజర్‌న్యూస్ : భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్సూచిగా సీతారాం ఏచూరి ఎదిగారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం మాజి జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మతోన్మాదంపై ఆయన అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని, చట్టసభల్లోనూ ప్రజావాణిని బలంగా వినిపించిన కమ్యూనిస్టు మేధావియని వారన్నారు. కమ్యూనిస్టు పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడంలో విశేష కృషి చేశారని, మతోన్మాదానికి వ్యతిరేకంగా, లౌకిక శక్తులను కూడా కట్టడంలో ప్రధాన భూమిక పోషించిన సీతారాం ఏచూరి, ప్రజా పోరాటాల పట్ల ఆయనకున్న అంకిత భావం ఆదర్శనీయమన్నారు. ఆదర్శవంతమైన విలువలతో కూడిన రాజకీయాలు కమ్యూనిస్టుల సొంతమని ఏచూరిని చూస్తే అర్థమవుతుందని వారన్నారు. సీతారాం ఏచురి ఆశయాల కోసం ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యలపై కార్యకర్తలు కలిసి పని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, వింజమూరు శివ, కుంచెం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, పాలోజు సుదర్శన్ వెంపటి మహేష్, ముత్యాల కేశవులు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : లౌకిక విలువల కోసం సీతారాం ఏచూరి జీవితాంతం పోరాడారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిజం కోసం జరిగే పోరాటంలో లోక విలువలను కాపాడుకోవడం చాలా ముఖ్యమని అని నమ్మి జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అన్నారు. ఆయన కృషిని కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని చెప్పారు. రాజకీయ రంగంలో ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యం లౌకికవాదం ఫెడరలిజం సామాజిక న్యాయం సమానత్వం కోసం ఎన్నో పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. బిజెపికి వ్యతిరేకంగా లౌకిక వాదాన్ని కాపాడేందుకు లౌకిక శక్తులను ఏకం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం పట్టణ వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా నాయకులు రవి నాయక్, వినోద్‌నాయక్, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, అయూబ్, సీని యర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారా యణ, కె.రమేష్ ఊర్మిళ, గోవర్ధన, పాపి రెడ్డి, అరుణ, పులమ్మ, రామచంద్ర, చౌగాని వెంకన్న, వాడపల్లి రమేష్, పిల్లుట్ల సైదులు, పాల్వాయి రాంరెడ్డి, కోటిరెడ్డి, మంద రాజు, కోడిరెక్క మల్లయ్య, వెంకట రమణ రెడ్డి, నాగేశ్వర రావు, మణెమ్మ, మాధవ రెడ్డి, దోరెపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారాం ఏచూరికి మనమిచ్చే ఘన నివాళని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం పూర్వ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాం ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల్లో ఒకరిగా పేరుగాంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా చివరి దాకా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజలపక్షాన నిలిచే ప్రజా గొంతుకయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, ఎండి రషీద్, అవనగంటి నాగేష్, శానగొండ రామచంద్రం, పల్లె సత్యం, తాళ్లపల్లి జితేందర్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, గట్టు నరసింహ పాల్గొన్నారు.





నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః తెలుగు నేలపై జన్మించిన సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని నార్కెట్‌పల్లి బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు మాట్లాడుతూ ఢిల్లీ జెఎన్‌టియు యూనివర్సిటిలో ఎస్‌ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా, కేంద్ర కమిటి సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రజల తరపున అనేక ఉద్యమాలు పోరాటాలు ఆయన చేశారని తెలిపారు. అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేసిన ఆయన ఆశయాలు కొనసాగిం చడానికి మన మందరం పనిచేయడమే ఆయనకు మనమిచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కట్ట రామచంద్రం, అర్థం శ్రీనివాసులు, మిర్యాల రాములు, దండు శంకరయ్య, శ్రీను, శంకర్, గోపి, నరేష్, యాదయ్య, సైదులు, లింగయ్య పాల్గొన్నారు.

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని జగన్నాథ పురం గ్రామంలో సిపిఐఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం దగ్గర కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి శుక్రవారం నిర్వహించరూ ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా మండల కమిటీ సభ్యులు వీరబోయినవెంకన్న, వెంపటి బ్రహ్మం, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖాజాబీశాఖ కార్యదర్శులు భూతం వెంకన్న, దైద సైదులు, పార్టీ సభ్యులు కోడి వెంకన్న, అమరగాని కనకయ్య, షేక్ ఖాదర్, వెంపటి వెంకన్న, షేక్ నబి సాహెబ్ ఖతిజాబేగం తదితరులు పాల్గొన్నారు.



### పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న

# ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకుల పై చర్యలు తీసుకోవాలి

### – డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి




మునుగోడు, మేజర్‌న్యూస్ : సీట్ల పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు నిర్వహకులపై చర్యలు తీసుకోవాలనీ కోరుతూ శుక్రవారం డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి మండల విద్యాధికారి తలమల్ల మల్లేశంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు పాఠశాలలు రవాణా సౌకర్యం పేరుతో బస్సులను కనీస భద్రత లేకుండా నడిపిస్తున్నారని ఆరోపించారు. ఒక్కొక్క బస్సులో 30 నుంచి 35 మంది విద్యార్థులు ప్రయాణించాల్సిన సీట్ల పరిమితి ఉంటే ప్రస్తుతం పాఠశాలల బస్సుల్లో 70 మంది విద్యార్థులను రవాణా చేస్తున్నారని ఆక్షేపించారు. ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యా వ్యాపారమే లక్ష్యంగా పెట్టుకొని విచ్చలవిడిగా తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలు పాటించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమ రవాణాలను కొనసాగించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముందు ముందు స్వయంగా బస్సులను అడ్డుకొని విద్యా దోపిడీకి అడ్డుకట్ట వేస్తామని హెచ్చరించారు. అధికారులు సైతం ప్రైవేట్ పాఠశాల బస్సులపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డుపల్లి నరేష్, యాసరాని వంశీకృష్ణ, మండల ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్, సింగారం శ్యామ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ కొల్లూరి

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. నివాసంలో ఆయన ఆధ్వర్యంలో కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కొల్లూరి వెంకటేశ్వర్లు పని నిమిత్తం గ్రామానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ వెంకటేశ్వర్లు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని అలాగే ఇటీవల. తన ఆటోలో ఎక్కిన ఒక వృద్ధ మహిళ బ్యాంకులో తన వద్ద ఉన్న కొంత నగదు ను. డిపాజిట్ చేద్దామని. ఒక ప్రయివేటు బ్యాంకు వద్ద దిగి. తనతో తెచ్చిన బ్యాగ్ ను ఆటోలో మర్చిపోవడం జరిగింది. తదుపరి తన ఆటోలో ఇతర ప్రయాణికులను ఎక్కించుకునే క్రమంలో. వెనుతిరిగి చూసిన. ఆటో డ్రైవర్ సదరు వృద్ధ మహిళ దిగిన బ్యాంకు వద్ద కు వెళ్లి ఆమెను గుర్తించి ఆ బ్యాగ్ ను తిరిగి ఆమె కు ఇవ్వడం జరిగింది అని అందులో ఒక లక్ష రూపాయల నగదు రెండున్నర తులాల బంగారం ఆ మహిళ కు అప్పచెప్పి తన నీతి నిజాయితీ నిబద్ధత ను చాటుకున్నారు అని నేడు ప్రతి ఒక్కరూ స్వార్థంతో ఇతరులను మోసగించి అక్రమంగా అన్యాయం గా ఆస్తులు సంపాదించుకుంటున్న నేపథ్యంలో. మానవతా విలువలకు తిలోదకాలు ఇస్తూ. సొంత వారిని. నమ్మిన వారిని నట్టేట ముంచే ప్రస్తుత సమాజంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి అయినా. ఇతరుల సొమ్ముకు ఆశపడకుండా తన కష్టంతో సంపాదించిన సొమ్ముతోనే బతకాలన్న వెంకటేశ్వర్లు లాంటి వారిప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి అని. ఇలాంటి వారిని చూసైనా మిగిలిన వారు మారాలని. ఇలాంటి వారిని గుర్తించి వారికి తగిన తోడ్పాటు అందించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బారి లక్ష్మయ్య, చెర్వుపల్లి లింగయ్య, వీరబోయిన వీరస్వామి వేముల రామయ్య, బొమ్మ యలమంచయ్య, బుద్ది సాయి, అల్లి వెంకటేష్, తోట గిరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# అనాథాశ్రమంలో బియ్యం, పండ్లు పంపిణీ



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా అనాథాశ్రమంలో ఉంటున్న వృద్ధుల కొరకు నడిగూడెం మండల కేంద్రానికి చెందిన యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఒక ట్రే అరటి పండ్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు తంగేళ్ల లింగయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మండవ అనిల్, దనాచారి, శ్రీరాముల అజయ్, తంగేళ్ల మహేష్ రెడ్డిపల్లి రామకృష్ణ, మేరే రంగయ్య, మేరే ధనయ్య, చేకూరి కార్తీక్, శ్రీరాముల శ్రావణ్, మేకపోతుల శ్రీకాంత్, శ్రీరాముల ఈశ్వర్, పారపల్లి నాగేశ్వరరావు, మండవ విజయ్, మల్లికంటి శ్రీహరి, బీరవెల్లి తరుణ్ రెడ్డి, శ్రీరాముల నవీన్, జంపాల అనిల్, తంగేళ్ల కౌశిక్, బీరవెల్లి అభినవరెడ్డి, పారేపల్లి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### మోత్కూరు మండలంను

# నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలి



మోత్కూరు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరంలో చేపట్టనున్న నియోజకవర్గ పునర్విభజనలో మోత్కూరు మండలాని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరు మండలాని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ప్లే కార్డుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి 20 ఏళ్లకు కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 119 స్థానాలకు అదనంగా 34 నియోజకవర్గాలు ఏర్పాటు అయ్యే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అభివృద్ధిలో అంత్యంత వెనుకబడిన మండలంగా మోత్కూరు ఉందన్నారు. నూతనంగా ఏర్పాటు కానున్న నియోజకవర్గ పునర్విభజన లో భాగంగా గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం), మోటకొండూరు మండలాలకు అనుసంధానంగా ఉన్నా మోత్కూరు మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ 5 మండలాలలో 68 రెవెన్యూ గ్రామాలు, 90 గ్రామపంచాయతీ తో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారం 1.73( ఒక లక్షా 73 వేలు ) జనాభా ఉందని, ఈ 14 సంవత్సరాలు జనాభా లెక్క పరిశీలిస్తే మరో 50 వేలు పెరగవచ్చని తద్వారా మోత్కూరు నియోజవర్గం ఏర్పాటు కావడానికి అన్ని అర్హతలు ఉంటాయని పేర్కొన్నారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నా మోత్కూరు మండలాన్ని నియోజకవర్గం ఏర్పాటు చేయుటకు అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, మండల నాయకులు కొయ్యలకారి జాహంగీర్, మద్రి కమల్ నాథ్, చాపల అంజయ్య, మరి ఆనందం, బోయిని ఉప్పలయ్య,కనుక రాజు,ఎర్రవెల్లి స్వామి,పి మల్లయ్య,వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ సేవతోనే నిజమైన సంతృప్తి

### బుడిగె పెంటయ్య గౌడ్



రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రజాసేవ తోనే నిజమైన సంతృప్తి కలుగుతుందని, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి యాదగిరిగుట్ట,రాజపేట ప్రధాన రహదారి లో లెవెల్ వంతెన గల పొట్టి మరి వాగు వద్ద రోడ్డు కోతకు గురవ్వగా స్పందించిన పెంటయ్య గౌడ్ శుక్రవారం తన సొంత ఖర్చులతో ట్రాక్టర్లతో మట్టి తెప్పించి, కోతకు గురైన రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. దీంతో ప్రయాణికులు తమ ప్రయాణాన్ని సాఫీగా సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రయాణికులు పెంటయ్య గౌడ్ దాతృత్వాన్ని అభినందించారు.

### కోదాడలో ఈనెల 25, 26 తేదీలలో

# పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు



కోదాడ, మేజర్‌న్యూస్ : ఈనెల 25, 26 న కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ప్రగతిశీల భావాలు కలిగిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనిప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ లుతెలిపారు. స్థానిక లాల్ బంగ్లాలో శుక్రవారం రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి యువకులను పాలకవర్గాలు వారు, అధికారంలోకి రావడం కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారు తప్ప రాజకీయంగా యువకులను చైతన్య వంతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. యువకులు రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులైనప్పుడు మాత్రమే సమాజంలో మార్పులు, అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆ దిశగా యువకులు రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, కోశాధికారి బండి రవి, నాయకులు సురేష్, మధు, మహేష్, రాములు, సైదులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడబోయిన రాంబాబు జన్మదిన వేడుకలు

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ : నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడబోయిన రాంబాబు యాదవ్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే సొంత గృహం నందు వేముల వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం పశుపతి, మదాసు నరసింహ, విజయ్, తిరుగుడు రవి, బత్తుల పాండు, నాగరాజు, బింగి కొండయ్య పాల్గొన్నారు.

# ఏచూరి వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తుల ఉద్యమ దిక్సూచి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : సీతారాం ఏచూరి స్ఫూర్తితో వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను ఏకం చేయాలని, రాజ్యాంగ పరిరక్షణ,కేంద్ర ప్రభుత్వ స్వతంత్ర సంస్థలను రక్షించేందుకు, ప్రజా ఉద్యమాలు చేయాలని స్ఫూర్తితో వామపక్ష ప్రజాతంత్ర పిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సీతారాం ఏచూరీ ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ స్థాయి నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు అంచలం చెలుగా ఎదిగిన సీతారాం ఏచూరీ పోరాట జీవితాన్ని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ తీరును ఆమె ఎదుటే విమర్శించిన దిశాలి ఏచూరీ అని అన్నారు. ప్రధాని ఇందిరా ఆహ్వానించినా, ఆమె కార్యాలయంకు వెళ్లకుండా ప్రధానినే విద్యార్థుల నడుమకు తీసుకవచ్చిన నాటి నుంచి ప్రతి పోరాటంలోనూ ఏచూరీ క్రీయాశీలకంగా వ్యవహరించారని తెలిపారు. తన పోరాట పటిమ, వివిద అంశాలలో అపరిమిత అవగాహనతో, వాగ్దాటితో భారత జాతీయ రాజకీయాల్లో ఓ కీలక నేతగా, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడు ఏచూరీ అన్నారు. తనద్కెన శ్కెలిలో యుపిఏ1లో కామన్ మినిమమ్ ప్రోగ్రాం తయారీలో, నిర్వహణ కమిటీలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాజ్యసభ సభ్యులుగా పలు స్టాడిరగ్ కమిటీలకు సభ్యులుగా ఉన్నారు. భాజపా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు, ప్రభుత్వరంగ సంస్థల ప్రవేటీకరణ, రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక విలువలను కాపాడాలని కోరుతూ ప్రతిపక్షపార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. సీతారాం ఏచూరీ మరణం కార్మికవర్గానికి, లౌకికవాదులకు, ప్రజాస్వామ్యవాదులకు, ప్రజా ఉద్యమానికి తీవ్ర లోటని విచారం వ్యక్తంచేశారు. సీతారాం ఏచూరీ మరణం దేశ ప్రజాస్వామ్య, వామపక్ష ఉద్యమానికి, ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజా ఉద్యమాలకు తీవ్ర లోటని తెలిపారు. ప్రతి సామాన్య కార్యకర్తను నవ్వుతూ పలకరిస్తూ అందరితో ఆత్మీయంగా మెలగుతారని, సంపన్న




కుటుంబ నుంచి వచ్చినా, జీవితమంతా ప్రజలతో, ప్రజాపోరాటాలోతోనే గడిపారని అన్నారు. ఐక్యరాజ్యసమితి వేదికపైనా తన వాణిని వినిపించారని, అంతటి మార్క్సిస్ట్ మేధావిని కోల్పోవడం పార్టీకి, వామపక్ష ఉద్యమానికి పూడ్చలేని లోటన్నారు. ఏచూరీకి నల్లగొండతో ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని, భక్తులు పుణ్యక్షేత్రాలు సందర్శించడం ఎలాగో,కమ్యూనిస్టు అనే వారు జీవితంలో ఒక్కసారైనా నల్లగొండను సందర్శించాలని ప్రతిసారి చెబుతుండేవారని అన్నారు. 1997,2019లో నల్లగొండ లో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభలలో వివిద సందర్భాలలో నిర్వహించిన పోరాటాలలో సీతారాం ఏచూరీ స్వయంగా పాల్గొన్నారని తెలిపారు. 1994, 1996, 1999, 2004, 2009, 2014, 2018, 2019, 2023లలో జరిగిన ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో జరిగిన ఎన్నికల సభల్లో జిల్లాలో పలు ప్రాంతాలలో పాల్గొన్నారు. 2015లో తెలంగాణా సమగ్రాభివృద్ధి, బిసి సబ్‌ప్లాన్, ప్రవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ నల్లగొండలో జరిగిన బహిరంగసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మొదటి బహిరంగసభకు హాజరయ్యారని గుర్తు చేశారు.ఆయన మరణం కమ్యూనిస్టు శ్రేణులకు, ప్రజాస్వామిక శక్తులు, వామపక్షవాదులకు,అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటన్నారు. పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, ఎండి సలీం,పి నర్సిరెడ్డి, గంజి మురళీదర్, దండెంపల్లి సత్తయ్య, కొండ అనురాధ, తుమ్మల పద్మ, సైదులు, పరిపూర్ణచారి, మన్నెం బిక్షం వెంకన్న, రవి, కుంభం కృష్ణారెడ్డి, పామనగుండ్ల అచ్చాలు, ఆశోక్, అంజయ్య, భూపాల్, మధుసూదన్ రెడ్డి, మట్టయ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అమరవీరులకు జోహార్లు



మునగాల, మేజర్‌న్యూస్ : భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వంలో సాగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శుక్రవారం సిపిఎం పార్టీ నేలమరి గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఎట్టి చాకలి విముక్తి కోసం తన జీవితాన్ని త్యాగం చేసి నిజాం పోలీస్ రజాకార్లు, నెహ్రూ సైన్యం కాల్పులకు 1949 డిసెంబర్ 30న అమరుడైన కామ్రేడ్ యంగలి పాపయ్య స్తూపం వద్ద ఎర్రజెండాను ఎగరేస్తూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ మునగాల పరగణ ప్రాంతంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం చారిత్రాత్మకమైనది వారు అన్నారు. ఈ పోరాటం ఈ కరుడుగట్టిన భూస్వామ్య దోపిడీ దౌష్ట్యానికి నాటి హైదరాబాదు పాలకుడైన నిజాం రాజరిక పాలనకు మూడ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగింది. ఈ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు వీరకిషోరాలు బలైయ్యారని 3వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు నిర్మించారని 10 లక్షల ఎకరాల భూమిని వ్యవసాయ కూలీలకు భూమిలేని, పేద రైతులకు పంచి పెట్టారని ఈ పోరాట ఫలితంగా వెట్టిచాకిరి విధానం రద్దు అయిందని అన్నారు. ఇవ్వాలా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటని హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని హిందూ ముస్లిం ప్రజల మధ్య చిచ్చు పెట్టి మత రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం దేశ్ ముఖ్‌లకు, దొరలు బడా భూస్వాముల దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిజాం నవాబ్ రజాకార్లకు, విసునూరు రామచంద్రారెడ్డి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఈ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి మంగమ్మ, సిపిఎం మండల కమిటీ సభ్యులు బి ఉపేందర్ ఎం గోపయ్య పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కె కోటయ్య, బి సుందరయ్య, బి.రాములు, కె.ఈదయ్య, రమణయ్య, వెంకటేశ్వర్లు, సికిందర్, షేక్ నబి, నాగమణి, రజిత, సత్యమని, లింగస్వామి, ఇంకా పాల్గొన్నారు.

# శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే

భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని స్థానిక వైఎస్ఆర్ గార్డెన్‌లో శుక్రవారం శ్రీ సాయి రాఘవేంద్ర ఒకేషనల్ జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నిలుగొండ వెంకటరాజు విద్యార్థులతో ఆడుతూ పాడుతూ విద్యార్థులకు వృత్తి విద్య కోర్సుల వల్ల మంచి భవిష్యత్ ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ సింగనబోయన మల్లేశం విద్యార్థులకు క్రమశిక్షణ గురుంచి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ అధ్యాపకులు గాజుల వెంకటేష్, మల్లేష్, ఎన్.గీత, సంతోష్, రవి, శైలజ,పుష్ప, మహేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులను సందర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పలు గ్రామాల చెరువులను, మత్తడిలను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. మండలంలోని మందనపల్లి, టంగుటూరు, సాయిగూడెం గ్రామాల చెరువులు, మత్తడిలను సందర్శించారు. అదేవిధంగా సాయిగూడెం మందనపల్లి గ్రామాల మధ్యలో ఉన్న కెనాల్ నుండి ఫీడర్ ఛానల్ కాలువను కూడా సందర్శించి ప్రారంభించడం జరిగింది. ఈ కెనాల్ నుండి మందనపల్లి చెరువును నింపుకోవడం జరుగుతుందని, పెద్ద కాల్వ నుండి ఎలాంటి కాలువలు లేనందున వర్షం వల్ల నిలిచిన నీరు ఎక్కడికక్కడే కాలువలలో నిలిచిపోవడం జరుగుతుంది. ఈ పీడర్ ఛానల్ తీయడం ద్వారా కాలువలో నిల్వ ఉన్న నీరు చెరువులోకి చేరుతుందని. తద్వారా మందనపల్లి సాయిగూడెం కందిగడ్డ తండా టంగుటూరు, శారాజిపేట రైతుల భూములకు నీళ్లు చేరడం జరుగుతుందని, చెరువు నిండి అలుగు పోయడం ద్వారా కొల్లూరు చెరువు కూడా నిండుతుందని తెలిపారు. అదేవిధంగా టంగుటూరు పెద్ద చెరువు ఇంకా ఎక్కువ శాతం నీటిని విడుదల చేయాలని తద్వారా టంగుటూరు చెరువు కూడా నిండుతుంది దాని కింద ఉన్న చెరువులు కూడా నిండుతాయని బీర్ల అయిలయ్య చరవాణి ద్వారా అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, పార్టీ బలోపేతం తదితర అంశాలపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతం, ప్రజలకు చేరువయ్యే విధానాలను అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకలాపాల వేగవంతం, ప్రజా సమస్యల పరిష్కారంలో తాము ప్రధాన భూమిక పోషిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పున్న కైలాస్ నేతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

# ఆర్థిక సాయం అందజేసిన కంచర్ల రామచంద్రా రెడ్డి



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన కూతురు స్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, అతని కుటుంబ సభ్యులను కెఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ రామచంద్ర రెడ్డి శుక్రవారం పరామర్శించి. రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్,బొంతసుధాకర్, కిసరి బాలయ్య,పల్లెపాటి తిరుపతి, గంగు జలెందర్ రెడ్డి, గుంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.